# పిల్లి - పాలు

రాయల వారు ఒకప్పుడు తన పట్టణములో ఉన్న ప్రతి ఇంటికి, ఒక పిల్లి పిల్లను - దానికి పాలు పోసి పెంచటానికి ఒక ఆవుని ఇచ్చి, మేము తీసుకుని రమ్మన్నప్పుడు ఈ పిల్లి పిల్లలని తీసుకుని రమ్మని చాటింపు వేయించారు. మన వికటకవి రామలింగడు, ఇది విని ఈ తిక్క పనులకు బుద్ధి చెప్పాలి అని నిశ్చయించుకుని, తనకి ఇచ్చిన పిల్లి కూనకు వేడి వేడి పాలు పట్టాడు. పాపం దాని మూతి తెగ కాలి , పాలు అంటేనే భయపడడం మొదలు పెట్టింది.

అలా మిగిలిన పాలు రామకృష్ణుడు సుఖంగా తాగేవాడు. సరే ఆరు నెలలు అయ్యింది ఇలా. అప్పుడు రాయల వారు ఒక రోజు పిల్లి పిల్లలని తీసుకుని రమ్మని చెప్పి వాటిని పరీక్షించగా, మన రాంలింగడి పిల్లి చాలా చిక్కిపోయి ఉంది. దీనికి కారణం ఏంటి అని అడుగగా, రామలింగడు "ఈ పిల్లికి పాలు అంటే ఇష్టం లేదు. పాలు చూస్తేనే దూరంగా పోతోంది" అని చెప్పేటప్పటికి, రాయల వారు ఆశ్చర్యపడి నమ్మబుద్ధి కాక తనే స్వయంగా పాలు తెప్పించి దాని ముందు పెట్టారు.

మన పిల్లి పాలు చూడగానే, మూతి కాలింది గుర్తుకు వచ్చి దూరంగా పారిపోయింది. అప్పుడు రాయల వారు మన వికటకవి చేసింది కనిపెట్టి హాయిగా నవ్వుకున్నారు. అదీ సంగతి పిల్లలు, మన పిల్లి - పాలు కథ

Keywords: Paalu Pilli Katha, Neeti Kathalu, Pillala Neeti Kathalu, Baalala Neethi Kathalu, Paalu. Pilli, Tenali Ramalinga, Krishna Devaraya

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com